అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..





సహస్ర హంతకుడు టెన్త్ బాలుడు?


WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -147 శనివారం 23 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




## సీఎస్ఆర్ నిధులతో మండలానికో
# అంబులెన్స్

తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ

యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు

ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబు లెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది మిగతా2లో...

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి





## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల
# తీరుపై విస్మయం

బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన

ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం



**హైదరాబాద్, ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ మిగతా2లో...




# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లో తుదిశ్వాస

విద్యార్థి నేత నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు కొనసాగిన ప్రస్థానం

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మద్దతు ఇచ్చిన నేత

నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా ప్రాతినిధ్యం

సురవరం మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం

తెలంగాణ మట్టిబిడ్డ సుధాకర్‌రెడ్డి: కేసీఆర్

## హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు
# చుక్కెదురు

● పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ ● అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం ● విచారణ నాలుగు వారాలకు వాయిదా



**హైదరాబాద్,ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. మిగతా2లో...



# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం

విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది

కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**తిరువనంతపురం,ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** విపక్షాల తరఫున ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తున్న జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి కారణంగా దేశంలో నక్సలిజం బలపడిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. సల్వాజు డుం కేసులో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇవ్వక పోయి ఉంటే 2020 కన్నా ముందుగానే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించి ఉండేవారమని పేర్కొన్నారు. మలయాళం పత్రిక మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు. ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసుకోవడంతోనే కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు మరింత దిగజారాయని అన్నారు. 'సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి నక్సలిజానికి సాయం చేశారు.ఆయన సల్వా జుడుం తీర్పుని చ్చారు. సల్వా జుడుం తీర్పు ఇవ్వకపోయి ఉంటే నక్సల్స్ ఉగ్రవాదం 2020నాటికే అంతమై ఉండేది. నక్సల్స్ సిద్ధాంతాలతో స్ఫూర్తి పొందినం దునే ఆయన సల్వాజుడుం తీర్పునిచ్చారు' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు. మావోయిస్టులపై పోరాటంలో భాగంగా గిరిజన మిగతా2లో...

## కెసిఆర్ పాలనలో
# యూరియా కొరత లేదు



ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా

అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు

ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కెటిఆర్

**హైదరాబాద్,ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** రైతులను అరిగోస పెడుతున్న ప్రస్తుత కాంగ్రెస్ పాలకుల పతనం ప్రారంభమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. రైతులకు యూరి యా సరఫరాలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పరిపాలన అంటే ఏమి టో తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వం, ముందుచూపు, పకడ్బందీ పాలన అంటే ఏమిటో ఇప్పుడు తెలంగాణ సమాజానికి అర్థమైందని కెటిఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూరియా సంక్షోభం పైన ఆయన స్పందిస్తూ, చిల్లర రాజకీయాలు తప్ప పరిపాలన తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ధ్వజమెత్తారు. ఒకవైపు బూతులు మాట్లాడడం మిగతా2లో...



# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ


కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

**హైదరాబాద్,ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న మిగతా2లో...

## సిపిఐ కార్యదర్శిగా
# కూనంనేని

- వరుసగా

రెండోసారి ఎన్నిక




## బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

2లో



# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

# సిపిఐ కార్యదర్శిగా కూనంనేని

**• వరుసగా రెండోసారి ఎన్నిక**

**హైదరాబాద్,ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త)::** సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ప్రజాగొంతుక, పీడిత ప్రజల ఆశాజ్యోతి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోని కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో శుక్రవారం సాంబశివ రావును ఎన్నుకున్నారు. ఈ మేరకు సిపిఐ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగూడెం శాసనస భ్యుడిగా ఉన్న సాంబశివరావు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పార్టీ మహా సభల సందర్భంగా ఆయనను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివ రావు పార్టీ జాతీయ నేతలు, రాష్ట్ర నేతలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

యువతను కోయ కమాండోలు, సల్వా జుడుం పేరిట ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడాన్ని సుప్రీంకోర్టు 2011లో రద్దు చేసింది. ఇది చట్టవ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అని నాడు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్న సుదర్శన్‌రెడ్డి తీర్పు చెప్పారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ నక్సలిజాన్ని ప్రోత్సహించే వ్యక్తిని తమ అభ్యర్థిగా నిలబెట్టిందని షా ఆరోపించారు.

# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిశారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు మూడు రోజులుగా హైదరాబాద్ శివారులోని జరుగుతుండగా, శుక్రవారం నూతన కమిటీ ఎన్నికతో సభలు ముగిశాయి. ఇంతలోనే సురవరం మరణ వార్త తెలియడంతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సురవరం మరణం విషయం తెలియగానే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25లో జన్మించిన సురవరం.. 1998, 2004లో రెండుసార్లు నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీపీఐ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ నుంచి మొదలైన ఆయన ప్రస్థానం సీపీఐ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది.

# బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

**• బిజెపి అంటే ఎందుకంత భయం: ప్రభుత్వంపై బండి విమర్శ**

**హైదరాబాద్,ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళు తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు


(మొదటి పేజీ తరువాయి)

తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు, మరోవైపు వందేళ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కెసిఆర్‌కు ఉన్న స్పష్టమైన తేడా నాలుగు కోట్ల తెలంగాణ సమాజానికి ఇప్పుడు అర్థమైపోయిందని వ్యాఖ్యానించారు.గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో యూరియాను సకాలంలో తెప్పించడానికి ఎన్నెన్ని ప్రణాళికలు, కసరత్తులు జరిగాయో ఆయన వివరించారు. వ్యవసాయ అధికారులతో కెసిఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారని, కేంద్రానికి ప్రతి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు సమర్పించేవారని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఎసిలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, సరఫరాను పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేసేవారని తెలిపారు. యూరియా సరఫరా కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారులకు స్వయంగా కెసిఆర్ ఫోన్ చేసి, 25 స్పెషల్ గూడ్స్ ట్రెయిన్‌లను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారని పేర్కొన్నారు. అవసరమైతే పక్క రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో నేరుగా సంప్రదింపులు జరిపి, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారని తెలిపారు. కెసిఆర్‌కు ఉన్న ఈ ముందుచూపు, దక్షత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకపోవడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం రైతులను కష్టాల పాలు చేస్తోందని ఆరోపించారు. పరిపాలనలో కెసిఆర్‌కు ఉన్న అనుభవం, స్పష్టత ప్రస్తుత పాలకులకు లేవని, అందుకే రైతులు ఇబ్బందులు పడుతున్నారని కెటిఆర్ పేర్కొన్నారు.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**



**పాట్నా, ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరపు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేస్తున్నట్లు- చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

# ఎసిబికి చిక్కిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్

**కరీంనగర్, ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ఎసిబి వలకు చిక్కారు.వివరాలలోకి వెళితే.. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఒక బాధితుడి నుంచి రూ.5 వేలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ డిమాండ్ చేశాడు. అయితే, లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అధికారులు శుక్రవారం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ లంచం డబ్బులు స్వీకరిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు-కున్నారు. తదుపరి విచారణ కోసం అతనిని కరీంనగర్ కోర్టుకు తరలించనున్నట్లు- ఎసిబి డిఎస్పి మధు తెలిపారు.

# గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ: మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు- కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు- చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.

# వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

**• 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

**హైదరాబాద్, ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):) :** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ- హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ- వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

## విక్టరీ యూత్ క్లబ్ అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా చిడిమిళ్ళ అశోక్,గాదే రాజు



**రాయపర్తి/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని విక్టరీ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గిరుక సురేష్ ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా చిడిమిళ్ళ అశోక్,ఉపాధ్యక్షులుగా గాదే రాజు, కార్యదర్శిగా గుండ్లపల్లి అశోక్, గుండ్లపల్లి కృష్ణయ్య లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష,ఉపాధ్యక్షులకు కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్ములను ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు విక్టరీ యూత్ క్లబ్ అభివృద్ధి కోసం మీ అందరి సహాయ సహకారంతో కృషి చేస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మొర్రి రాజేందర్,గుండ్లపల్లి భాస్కర్, పెంతల రాజు, పిండిపోలు బిక్షపతి,చిడిమిళ్ళ సతీష్, గాదే సోమయ్య,గాదే అశోక్,డాక్టర్ శ్రీను,గుండ్లపల్లి పెద్ద సోమయ్య,మండల సురేష్, గాదె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## చిన్నారిని ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ వేల్పుల వెంకన్న మనుమడు రీతూ మొదటి పుట్టినరోజు వేడుకలు కిష్టపురం %X% రోడ్డు లోని వి ఆర్ గార్డెన్ లో జరుగగా శుక్రవారం పుట్టిన రోజు వేడుకలో మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవ త్ నర్సింహ నాయక్, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజి సర్పంచులు చెడుపాక కుమార్, గారే నర్సయ్య,ఎంపిటిసి ఐత రాంచందర్,సాయి గౌడ్,చందు రాము,సంకినేని ఎల్ల స్వామి, ఉబ్బని సింహాద్రి,చందు సతీష్,తదితరులు పాల్గొన్నారు.

### బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## మినరల్ వాటర్ క్యాన్స్ అందజేత




**రాయపర్తి/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హను మాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మహిళా సంఘం సభ్యులకు మినరల్ వాటర్ క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా మారుమూల గ్రామాలు,తండాల ప్రజలు కలుషిత త్రాగు నీరు తాగి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు హైజెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను తమ ట్రస్టు ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు.రాబోయే రోజులలో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్, ఎండీ నయీమ్,మచ్చ రమేష్,రామారావు,అనిల్,మునిత,ఏపిఎం రవీందర్,అధ్యక్షురాలు నీరజ, యాదగిరి, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల యజమానులు ఇన్స్పైర్ నామినేషన్ పూర్తి చేయాలి

### - జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్



**నర్సంపేట/ఆగస్టు22( జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట అన్ని పాఠశాలల యజమానులు ఈనెల 30 లోపు ఇన్స్పైర్ నామినేషన్ లు పూర్తిచేయాలని జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇన్స్పైర్ మండల కమిటీ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయతీ రాజ్, ప్రైవేటు పాఠశాలలకు చెందిన యజమానులు చొరవ చూపి గడువులోపు ఇన్స్పైర్ నామినేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి కొర్ర సారయ్య కమిటీ సభ్యులు జి. కిరణ్ ఈ. చంద్రశేఖర్, పి. కుమారస్వామి పి. శ్యాంప్రసాద్ సిఆర్పి సునీల్ లు పాల్గొన్నారు.

## నవగ్రహ విగ్రహాల నమూనాను పరిశీలించి అడ్వాన్స్ ఇచ్చిన ఆలయ కమిటీ

### ప్రతిష్టాపనకు ముందుకొచ్చిన దాతలు నగదు అందజేత





**గణపురం /ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో త్వరలో రానున్న కార్తీకమాసంలో ఆలయంలో నవగ్రహ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు అదేవిధంగా ఈరోజు ఆలయ కమిటీ సభ్యులు నవగ్రహ విగ్రహాల నమూనాను పరిశీలించి శిల్పులను కలిసి వారికి అడ్వాన్స్ అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి శుక్రవారం గణపురం మండల కేంద్రానికి చెందిన బోళ్ళ లక్ష్మి సదానందం ముదిరాజ్ దంపతులు 20.000?రూపాయలను అదేవిధంగా బూర కరుణ రాజేష్ దంపతులు 20.000? రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూల శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి మాదాసు మొగిలి మాదాసు అర్జున్ బూర రాజగోపాల్ దైవాల భద్రయ్య పాండవుల భద్రయ్య ఉయ్యాల బిక్షపతి తదితరులు భక్తులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర పనులు జాతర కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

**పెనుబల్లి/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
పెనుబల్లి మండలం – లంకపల్లి గ్రామం లో – తెలంగాణ రాష్ట్ర పనులు జాతర కార్యక్రమం లో భాగంగా పెనుబల్లి మండలం, లంకపల్లి గ్రామం లో నూతన సబ్ స్టేషన్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,విద్యుత్ శాఖ డీ ఈ,విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వ అన్ని శాఖ అధికారులు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల




రాణి,యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు పసుమర్తి విశ్వనాద్, జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు,టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి,సీతారాములు, చీకటి రామారావు, చిన్న స్వామి, నీలాద్రి చైర్మన్ చిన్న నరసింహ రావు, బుక్క కృష్ణ వేణి, మాధవ రెడ్డి,కరీముల్లా, కిషోర్ పోతురాజు, జీవన్,యూత్ కాంగ్రెస్ సతీష్, శ్రీను,వెంకట్ రెడ్డి,మాధవ్, దాము, కిరణ్,పెనుబల్లి మండలం, బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కోర్లగూడెం లో పనుల జాతర కార్యక్రమం



**కల్లూరు/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండల పరిధి కొర్లగూడెం గ్రామ పంచాయితీ లో తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పనులు జాతర కార్యక్రమంలో భాగంగా శు క్రవారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఐనా లబ్ధిదారుల ఇళ్లవద్ద మరుగుదొడ్లు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన స్పెషల్ ఆఫీసర్ యంపివో రంజిత్.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ రామ్ ప్రసాద్, ఈజియస్ ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, బైరెడ్డి వెంకటరెడ్డి,కాకర్ల వేణుగోపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు మట్టా రామకృష్ణ, బొల్లపు సత్యనారాయణరెడ్డి,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ అభిమానులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ రంగాల కార్మిక సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం




**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 22ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త):** అటవీ శాఖ, పరియవరణం శాఖ మంత్రివార్యులు కొండా సురేఖ ని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ కార్మిక సమస్యల పైన శుక్రవారం మాట్లాడి వినతి పత్రం ఇవ్వడం జరిగింది భవన నిర్మాణ రంగాల కార్మిక సమస్యల పరిస్కారదిశగా పని చేస్తానని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ హామీ ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి గారి ద్రుష్టి కి తీసుకువెళతాను హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ 1. 55 సం నిండిన ప్రతి కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించి కార్మికుని కార్డు శాశ్వత కాలం పనిచేసే విధంగా ఆక్సిడెంట్ లో చనిపోయిన కార్మికునికి 10లక్షల ఆర్థిక సాయం అందించే విధంగా ఇచ్చేయాలని కోరారు.సాధారణంగా చనిపోయిన కార్మికునికి 2 లక్షల రు ఆర్థిక సాయం చేయాలి ఈకార్మిక వెల్ఫేర్ బోర్డుకి కర్మికుడినే చైర్మన్ చేసి కార్మికుల వృద్ధి కోసం 10. లక్షల లోన్ సౌకర్యం కల్పించాలని కురావడం జరిగింది అని తెలిపారు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ని తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**కల్లూరు/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** పురపాలక సంఘం పరిధిలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటిన కల్లూరు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్.ఖాన్ ఖాన్ పేట యన్ యస్ పి లో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ని పరిసర ప్రాంతాలను, పిల్లలకు ఇచ్చే సాయంత్రం పూట అల్పాహారాన్ని పరిశీలించారు, అదేవిధంగా పిల్లలకు మెనో లో ఎవిధమైనటువంటి ఆహారం ఇస్తున్నారు, పిల్లలకు మెనో ప్రకారం ఆహారము అందిస్తున్నారా అని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాల గడువు పెంపు..




**సత్తుపల్లి/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాల గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నీ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డా.చీపు పూర్ణ చందర్రావు తెలిపారు. డిగ్రీ ప్రోగ్రామ్స్ లో చేరేందుకు ఇంటర్ ఐటీఐ, ఓపెన్ ఇంటర్, డిప్లొమా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని ఆయన స్పష్టం చేశారు. ప్రవేశాల దరఖాస్తు పార్మ్ కళాశాల స్టడి సెంటర్ లేదా యూనివర్సిటీ వెబ్సైట్ ద్వారా పొందవచ్చుఅన్నారు.

# ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# ఉచిత యూనిఫామ్స్, నోట్ బుక్స్ పంపిణి

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్**





**సత్తుపల్లి/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం గల జెవిఆర్ డిగ్రీ కాలేజీ లోని స్టూడెంట్స్ కు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా యూనిఫామ్స్ మరియు నోట్ బుక్స్ అందించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, జెవీఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, ఐ శ్రీను, మోరిశెట్టి సాంబశివరావు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## అర్ధరాత్రి నుండి విధులు బహిష్కరించునున్న మిషన్ భగీరథ కార్మికులు.


**మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు.**

**జీతాలు చెల్లించే వరకు నీటి సరఫరాను జిల్లా వ్యాప్తంగా నిలిపివేయునున్న మిషన్ భగీరథ కార్మికులు.**

**తల్లాడ/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** మిషన్ భగీరథ కార్మికులకు గత 3 నెలలుగా మిషన్ భగీరథ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు మరియు 12 నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఖమ్మం జిల్లా మిషన్ భగీరథ కార్మికులు. నేటి అర్ధరాత్రి నుండి విధులను బహిష్కరించాలని నిర్ణయించారు.ఈనెల 12న జరిగిన సమావేశంలో 20వ తేదీ లోపు వేతనాలు చెల్లిస్తామని జిల్లా మిషన్ భగీరథ ఎస్.ఈ భాస్కర్ రెడ్డి గారు హామీ ఇచ్చినప్పటికీ, నేటి చర్చలలో వేతనాలపై ఎటువంటి హామీ ఇవ్వలేమని స్పష్టం చేశారు. అధికారుల,యాజమాన్యం, ఏజెన్సీ నిర్లక్ష్య ధోరణి



కారణంగా జేఏసీ పిలుపుతో కార్మికులు నేటి అర్ధరాత్రి నుండి విధులను బహిష్కరించనున్నారు. ఖమ్మం మిషన్ భగీరథ జేఏసీ కమిటీ.



## కల్లూరు లో పనుల జాతర కార్యక్రమం ప్రారంభించిన ఎయంసి చైర్మన్







**కల్లూరు/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్లు, పొలాలకు మట్టి రోడ్లు, చెక్ డ్యామ్లు, అంతర్గత సీసీ రోడ్లు, వాటర్ షెడ్లు, పశువుల కొట్టాలు, నర్సరీల పెంపకం, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, తదితర పనుల జాతర మొదలవు తుందని మంత్రి సీతక్క తెలిపినట్లుగా శుక్రవారం ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలో ముచ్చవరం, యజ్ఞనారాయణపురం, లింగాల గ్రామాలలో వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి లాంచనంగా ప్రారంభించారు.లింగాల ప్రభుత్వ స్కూల్ నందు ఇంకుడు గుంటను, అలాగే ముచ్చవరం, యజ్ఞనారాయణపురం గ్రామపంచాయతీ లలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లో జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీలకు గేదెలు కలిగినవారికి పశువుల కొట్టాలు (క్యాటిల్ షెడ్ ) మంజూరు కాగా నిర్మాణం పూర్తి అయినా షెడ్డులను శుక్రవారం ఎంపీడీఓ చంద్రశేఖర్, వ్యవసాయం శాఖ అధికారిణి రూప,వ్యవసాయం మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు.అనంతరం పాయపూరు గ్రామం నుండి ముచ్చవరం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు కి ఇరువైపులా మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమం లో ప్రభుత్వం అధికారులు, మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# మల్లన్న దేవాలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం

**దేవాలయ అభివృద్ధి కి పాటుపడాలి**

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు -టీజీ క్యాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు**







**ఐనవోలు/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
మల్లన్న దేవాలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం శుక్రవారం అంగరంగ వైభవం గా నిర్వహించారు. మల్లికార్జున స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టీజీ క్యాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ
దేవాలయ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు,ఎమ్మెల్యే గారికి, చైర్మన్ గారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ఆలయ ఈఓ ప్రమస్వీకారం చేయించగా ఆలయ నూతన చైర్మన్ గా ఎన్నికైన కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ని,కమిటీ సభ్యులను ఎమ్మెల్యే,టీజీ క్యాబ్ చైర్మన్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న డివిల్ పీఓ



**రాయపర్తి/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని గట్టికల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు జాతర కార్యక్రమంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ లో శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారి వేదవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కమ్యూనిటీ ఇంకుడు గుంత,వ్యక్తి గత ఇంకుడు గుంతలకు ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు.గ్రామ పంచాయితీ సిబ్బందిని, ఫీల్డ్ అసిస్టెంట్ లను సన్మానించారు.అనంతరం గ్రామంలోని పాఠశాలను సందర్శించి చేసి ఇల్లాలి చదువు ు ఇంటికి వెలుగు కార్యక్రమం లో పాల్గొని మహిళా విద్యా వాలంటీర్ లకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహిళలకు తడిచెత్త పొడి చెత్త ఎరువు తయారీ గురించి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, యుపిఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ నరసింహరావు,పంచాయతీ కార్యదర్శి గాదె సుమలత,అంగన్వాడి టీచర్ రాణి,వివో అధ్యక్షులు సంధ్యారాణి, ధన లక్ష్మి,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు సంతోష్, చిన్నాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులను సన్మానించిన ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్




**భూపాలపల్లి/ఆగస్టు 22(జర్నలిస్ట్ వార్త):** మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు నిందితులకు. గురువారం హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో పాటు, కీలకమైన కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పనిచేస్తున్న పి పి ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జునరావు, మహా ముత్తారం ఎస్సై మహేంద్ర కుమార్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్ ను శుక్రవారం. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ , మెమంటోలు అందజేసి, ఘన%శీ%గా సన్మానించి అభినందించారు.మహా ముత్తారం మండల పరిధిలో మార్చి నెలలో మహబూబ్ పల్లి కి చెందిన అర్నేని నరేష్, అనే వ్యక్తి మహిళను అత్యాచార చేసిన కేసులో 10 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష , మరియు ఇదే నెలలో కనకనూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య, అను వ్యక్తి మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష, మరియు 25వేల రూపాయల జరిమానా, అలాగే ఏప్రిల్ నెలలో మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన గౌరవేణి అర్జున్ అను వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధించడం అయినది.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే గారు మాట్లాడుతూ జిల్లాలో ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, తప్పు చేస్తే చట్ట పరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు. క్షణికావేశంలో గాని మద్యం మత్తులో గాని నేరాలకు పాల్పడి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ఆలాగే పోలీసు అధికారులు భవిష్యత్తులో కేసుల నుంచి నిందితులు తప్పించుకోకుండా, సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.

# నూతన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించిన కాప సుధాకర్



**తల్లాడ/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీ ,గొల్ల మందల నాగలక్ష్మి,బి రెడ్డి వెంకటమ్మ నూతన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.అనంతరం కాటిల్ షెడ్ల లబ్ధిదారులకు గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చేతులమీదుగా చెక్కులను అందించడంజరిగింది.మల్లవరం గ్రామంలో దుగ్గిదేవర రవీంద్ర నూతన కాటిల్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మల్లవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్,ఎర్రు కృష్ణారావు,మాజీ ఉపసర్పంచ్ ఎర్రు నరసింహారావు,భూక్య అంజయ్య కాపా సుధాకర్ ,గుండ్ల వెంకటేశ్వర్లు,దుండేటి కృష్ణారెడ్డి,ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు,బి రెడ్డి మల్లారెడ్డి మరియు గొల్లగూడెం గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వేమిరెడ్డి రామతులసమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన, ఎమ్మెల్యే



**తల్లాడ/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం- నారాయణ పురం గ్రామం లో మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి సతీమణి వేమిరెడ్డి రామతులసమ్మ పార్థివదేహం కు పూలమాల వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్ , రాయల రాము, భూక్య అంజి, రేగల శ్రీనివాసరావు, కేతేపల్లి భాస్కరరావు , వెంకటేశ్వర్లుయూత్ కాంగ్రెస్ కిరణ్, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, ఇమ్మనేని ప్రసాద్, సామినేని రామ్ అప్పారావు, దిరిశాల సత్యనారాయణ, నాగులు మేర, రమేష్, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం.

## -సత్తుపల్లి ఎంఈఓ



**సత్తుపల్లి/ఆగస్టు22(జర్నలిస్టు వార్త):**సత్తుపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంఈవో నక్క రాజేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు సత్తుపల్లి ఎంఈవో కార్యాలయంలో నక్క రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నూతన ఆధార్ నమోదు, ఆధార్ అప్డేట్, ఆధార్‌లో తప్పులను సరి చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త ఆధార్ నమోదుకు బర్త్ సర్టిఫికేట్, ఆధార్ అప్డేట్‌కు స్థానిక రెసిడెన్షియల్ సర్టిఫికెట్ అవసరమని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి ఎంఈవో నక్క రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ట్రస్ట్ బోర్డు నియామకంలో యాదవులను అవమానపరిచారు

## జి.ఎం.పి.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట రాజు యాదవ్



**ఐనవోలు/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
ట్రస్ట్ బోర్డు నియామకంలో యాదవులను అవమానపరిచారని జి.ఎం.పి.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం మల్లికార్జున దేవస్థానం లో ట్రస్ట్ బోర్డు కమిటీ నియామకం చేశారు. యాదవుల ఆరాధ్య దైవమైన మల్లికార్జున స్వామి దేవాలయానికి ఎన్ని మార్లు ధర్మకర్త ల మండలి ఎన్నిక జరిగిన యాదవుల కు స్థానం కల్పించక పోవడం బాధాకరమన్నారు. యాదవులను గుర్తించకపోవడంపై యాదవుల సామజిక వర్గం తీవ్రంగా మండిపడుతున్నారు.
ఐనవోలు మండలానికి చెందిన గత పది సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం కూడా మా యాదవులను గుర్తింపు లేకుండా అవమానపరుస్తున్నారని నల్లబెట్ట రాజు యాదవ్ ఆవేదన వ్యక్తిత్వం చేశారు. ఈ ప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి యాదవులను గుర్తించి ట్రస్ట్ బోర్డులో కనీస గౌరవంగా గుర్తించాలని విజ్ఞప్తి చేసినారు.

# వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సై గా సాయిబాబు




**వర్ధన్నపేట/ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు గా నూతన ఎస్ఐగా సాయిబాబు శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. ముల్కనూర్ ఎస్ఐ గా విధులు నిర్వహింస్తున్న సందర్బంల్లో సాధారణ బదిలీల్లో భాగంగా సాయిబాబు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

# ఉపాధి నిధులతో పశువుల షెడ్ల ప్రారంభోత్సవం...



**అనంతగిరి: ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
కూలీలకు ఉపాధితో పాటు సన్న చిన్న కారు రైతులకు ప్రయోజనకరంగా ఉండేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా నూతన పశువుల షెడ్ల అనంతగిరి మండలం చనుపల్లి త్రిపురవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర సందర్భంగా శు క్రవారం ప్రారంభోత్సవం చేశారు. గతంలోనూ నిర్మాణాలకు అవకాశం ఉన్నప్పటికీ నిధులు సకలంలో గత ప్రభుత్వం చెల్లించకపోవడంతో రైతులు ముందుకు రాలేదు తిరిగి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పశువులకు నీడ కల్పించేందుకు షెడ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇందులో పశువుల చెడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఒక్కొక్క షెడ్డు కు రూ. 70 వేల రూపాయలు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పశుపోషణ పాడి పరిశ్రమలను పెంచడంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు దీనిలో భాగంగా సన్న కారు పాడి రైతులు షెడ్లు నిర్మించుకునేందుకు చెడ్ల పథకాన్ని పునర్దరించింది అన్నారు. ప్రస్తుతం మండలంలో చెడ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలియజేశారు ఈ పథకం కావలసిన అర్హులైన లబ్ధిదారులు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంబంధిత అధికారులకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డుతో రేషన్ పంపిణీ

## అక్రమాలకుచెక్ పెట్టేలా చర్యలు -మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి,ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
టెక్నాలజీ వినియోగంతో పారదర్శకతతో సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. ఈ నెల 25వ తేదీ నుంచి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఈనెల 25వ తేదీన 9 జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వచ్చేనెల 15 తేదీ వరకు నాలుగు విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పండుగ వాతావరణంలో కార్డుల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. 1.45కోట్ల కుటు-ంబాలకు స్మార్ట్ రైస్ కార్డులను ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల కార్డుదారులకీ స్మార్ట్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్‌తో సహా ... పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశామని పేర్కొన్నారు. మండలాల వారీగా స్మార్ట్



కార్డుల పంపిణీ పూర్తైందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ రైస్ కార్డుతో స్వైప్ చేసి సరుకులు పొందవచ్చని సూచించారు. సరుకుల పంపిణీ సమాచారాన్ని ఎప్పటి కప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేస్తుందని వివరించారు. ప్రస్తుతం వృద్ధులు, వికలాంగులకు 16.70లక్షల మందికి సరుకులను డోర్ డెలివరీ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పర్యవేక్షణలో లోపం లేకుండా పకడ్బందీగా కార్డులు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ వారు ఎక్కడినుంచైనా రేషన్ తీసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ కార్డుల రాకతో డీలర్ల అక్రమాలకు చెక్ పడుతుందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ కార్డులతో పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా సమర్థవంతంగా పర్యవేక్షణ జరుగుతుందని వెల్లడించారు. మార్కెట్ ధరలు పెరిగినప్పుడు తప్పకుండా పౌర సరఫరాల ద్వారా అదనపు సరుకులు పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈనెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్లు- నాదెండ్ల మనోహర్ తెలిపారు. తొలిరోజు 9 జిల్లాల్లో పంపిణీ చేస్తామన్నారు. సెప్టెంబర్ 15 వరకు మొత్తం 4 విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డులను అందిస్తామని వివరించారు. 25న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తాం. ఆ తర్వాత ఈనెల 30, వచ్చే నెల 6, 15వ తేదీల్లో విడతల వారీగా మిగిలిన జిల్లాల్లో అందిస్తాం. ప్రజాప్రతినిధులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. 1.45 కోట్ల కుటుంబాలకు మహిళల పేరిట తయారు చేసిన స్మార్ట్ రైస్ కార్డుదారులకు ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల మందితో పాటు- చిరునామా మార్పు చేసుకున్నవారికీ ఇస్తాం. రాష్ట్రంలో ఇతర జిల్లాలకు వలస వెళ్లినవారు.. పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకోవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబ వివరాలు సహా సరకుల సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చని మనోహర్ తెలిపారు.

# సాస్కి పూర్వోదయ పథకం తరహాలో నిధులు

## నిర్మలాసీతరామన్‌కు సిఎం చంద్రబాబు వినతి


**న్యూఢిల్లీ,ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని చంద్రబాబు కోరినట్లు- సమాచారం. ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతోనూ సీఎం సమావేశమయ్యారు. సీఎం
చంద్రబాబుతో పాటు- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. ఎకనమిక్ - టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో



సీఎం పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలిసి ఏపీ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చిస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు షెడ్యూల్ బిజీ బిజీగా ఉంది. ఈ క్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీకి ఆర్థిక సహాయంపై ఈ భేటీ-లో చర్చించారు. రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరారు. ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం వివరించారు. సాస్కితో పాటు- పూర్వోదయ పథకం తరహాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ఏపీకి నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దాదాపు 50 నిమిషాల పాటు- ఈ సమావేశం కొనసాగింది. ఈ భేటీ-లో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం ఎంపీలు పాల్గొన్నారు.

# సహస్ర హంతకుడు టెన్త్ బాలుడు?

**కూకట్‌పల్లి: ఆగస్టు22(జర్నలిస్ట్ వార్త):**
కూకట్‌పల్లి, సంగీత్‌నగర్‌లో జరిగిన బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ నెల 18వ తేదీన సహస్ర(11) ఇంట్లో హత్యకు గురైన విషయం తెలిసిందే. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ముక్తా క్యా సా రం గ్రామానికి చెందిన కృష్ణ, రేణుక దంపతులు ఐదేళ్ల నుంచి కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో కుమార్తె సహస్ర(11), కుమారుడి (7)తో కలిసి ఉంటున్నారు. కృష్ణ స్థానికంగా ఉన్న మెకానిక్ షె డ్ లో పనిచేస్తుండగా, రేణుక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తోంది. సహస్ర బోయిన్‌పల్లిలోని కేంద్రీయ విద్యాలయంలో ఆరోతరగతి చదువుతోంది. కుమారుడు స్థానికంగా ఉన్న పాఠశాలలో చదువుకుంటున్నాడు. భార్యభర్తలు ఈ నెల 18వ తేదీన విధులకు వెళ్లగా పాఠశాలకు సెలవు కావడంతో సహస్ర ఇంటి వద్ద ఉంది. తమ్ముడికి లంచ్ బాక్స్ తానే పాఠశాలకు వెళ్లి ఇచ్చి వస్తానని సహస్ర చెప్పడంతో తల్లిదండ్రులు విధులకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం 12 గంటలకు లంచ్



బాక్స్ తీసుకుని రాలేదని బాలుడి పాఠశాల నుంచి కృష్ణకు ఫోన్ చేయడంతో ఇంటికి వచ్చి చూసేసరికి సహస్ర రక్తం మడుగులో పడిఉంది. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు సిసి టివిలను పరిశీలించగా ఎలాంటి క్లూ లభించలేదు. ఈ క్రమంలోనే పోలీసులు ఇంటి పక్కన ఉన్న వారిని విచారించగా,
ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హత్య జరిగిన రోజు బాలుడు తన ఇంటి పక్కన 15నిమిషాలు దాక్కుని ఉన్నాడని చెప్పాడు. వెంటనే పోలీసులు బాలుడు ఉంటున్న పాఠశాలకు వెళ్లి అదుపులోకి తీసుకుని విచారించాగా ముందుగా ఎదురుతిరిగినట్లు తెలిసింది. తర్వాత పోలీసులు నువ్వు హత్య చేసినట్లు తెలిసిందని, గట్టిగా అడగడంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. వెంటనే బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా మొత్తం చెప్పాడు. బాలుడు ఇంట్లో సోదాలు చేసిన పోలీసులు రక్తం మరకలు అంటిన దుస్తులు, లెటర్, కత్తిని స్వాధీనం చేసుకున్నారు. పదోతరగతి చదువుతున్న బాలుడు సహస్ర ఇంటి పక్కనే ఉంటున్నాడు. బాలిక ఇంట్లో చోరీ చేయాలని ముందుగానే ప్లాన్ వేసుకున్న బాలుడు దానికి సంబంధించిన ప్లాన్‌ను పేపర్‌పై రాసుకున్నాడు. చోరీ ఎలా చేయాలి, ఎలా తప్పించుకోవాలి, ఎవరైనా అడ్డు వస్తే ఎలా చంపివేయాలనే విషయాలు రాశాడు. చివరికి దీనికి ఆపరేషన్ డాన్ అనే పేరు పెట్టుకున్నాడు. ఓటిటిలో క్రైం వెబ్ సిరీస్‌ను చూసి చోరీకి ప్లాన్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. బాలుడి తల్లిదండ్రులు రెండేళ్ల క్రితం సంగీత్‌నగర్‌కు వచ్చి స్థానికంగా కిరాణా షాపు నిర్వహిస్తున్నారు. బాలిక పుట్టిన రోజుకు కూడా నిందితుడు హాజరైనట్లు గుర్తించారు.